విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 29 అక్టోబరు 2024 8 పేజీలు

అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి: కలెక్టర్

– ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 146 అర్జీలు

విశాలాంధ్ర –చిత్తూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కారం నకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ బి.పుల్లయ్య,

2

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఏఐటియుసి ఆధ్వర్యంలోఓ ఆటో వర్కర్స్ యూనియన్ తిరుపతి నగర సమితి నిరసన
- కూటమి ప్రభుత్వం ఏర్పటి వంద రోజులు అవుతున్నా హామీల అమలు సున్నా
- సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ

విశాలాంధ్ర – తిరుపతి : ఏఐటియుసికి అనుబంధ సంఘమైన ఆటో వర్కర్స్ యూనియన్ తిరుపతి నగర సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముఖ్య అతిధులుగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి

2

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే...

కఠిన చర్యలు : ఎస్పీ

విశాలాంధ్ర – తిరుపతి : ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించినా, నిషేధిత రసాయనాలతో తయారైన టపాసులు విక్రయించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరా యుడు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించినా, నిషేధిత రసాయనాలతో తయారైన టపాసులు విక్రయించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరా యుడు జిల్లాలో అక్రమంగా టపాసుల తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు.బాణసంచా వంటి పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదు..బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత ప్రమాణాల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించు కోవాలి.టపాసుల షాపుల వద్ద నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలి. ప్రభుత్వం వారు జారీ చేసిన నిబంధనలు ఉల్లంఘన జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక .టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.జిల్లాలో ఎక్కడైనా టపాసులు అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ ఉంచినా 112 లేదా కంట్రోల్ రూమ్ 80999 99977 కు గాని సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి.

.... వార్త 2వ పేజీలో ....

శ్రీకాళహస్తిలో...

'సంప్రదాయ' దోపిడీ..!

బలవంతంగా పంచలు అమ్మకం రూ .500కు అంటగడుతున్న వ్యాపారులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ అధికారుల అర్ధరాత్రి నిర్ణయాలు వ్యాపారులకు వరంగా మారాయి. సాధ్యా సాధ్యాలను పరిశీలించకుండా అనుకున్నదే తడవుగా ఆలయ అధికారులు నిర్ణయాలు అమలు చేస్తున్నారు. దీని వలన వ్యాపారులు వ్యాపారులు లాభ పడుతున్నారు. భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దోపిడీకి గురవుతున్నారు.

2లో



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి

బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

– టీటీడీ ఈవో జె.శ్యామల రావు

విశాలాంధ్ర – తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్స వాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామల రావు అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలో తిరుచా నూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిం చాలన్నారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల సమావేశం మంది రంలో సోమవారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఈవో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, నవంబరు 28 నుండి డిసెంబరు 4వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయని, ఇందుకోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చలువపందిళ్లు, రంగోలీలు, క్యూలైన్లు, బారీకేడ్లు తదితర ఇంజినీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అలంకరణలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పిఏ సిస్టమ్, ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

2లో

ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది

7

ప్రజా సేవతోపాటు...

వ్యక్తిగత ఆరోగ్యమూ అవసరమే

– జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు

- పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా పోలీసు కుటుంబాలకు అపోలో డాక్టర్లచే వైద్య శిబిరం

విశాలాంధ్ర –చిత్తూరు : పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా చిత్తూరు జిల్లా పోలీసు అధికారులు, హెూమ్ గార్డ్స్, పదవీ విరమణ చేసిన సిబ్బందికి వారి కుటుంబాల కొరకు ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ నందు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భ ంగా ఎస్.పి మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నా మని, ఇందులో భాగంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఈసారి అపోలో డాక్టర్లచే పోలీసు సిబ్బంది,

2

అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి) చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు లతో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అర్జీల పరిష్కారం లో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలకు అర్థ వంతమైన సమాధానమిస్తూ పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుంద న్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్ డి ఓ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'సంప్రదాయ' దోపిడీ..!

(మొదటి పేజీ తరువాయి) రాహు -కేతు పూజల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తుల్లో రావాలని ఆలయ అధికారులు నిబంధన పెట్టారు. ఇది శ్రీకాళహస్తి పట్టణంలోని కొందరు వ్యాపారులకు వరంగా మారి పోయింది. తెల్లవారు జామున బస్సుల్లో... రైళ్లలో.. వివిధ వాహనాల్లో ఆలయానికి వచ్చే భక్తులను కొందరు వ్యాపారులు రోడ్లపై అడ్డగించి నిలువు దోపిడీ చేస్తున్నారు. రాహు-కేతు పూజ చేయించు కోవాలంటే తప్పనిసరిగా పురుషులు పంచలు ధరించాలని... పాంట్లు ధరించి వెళ్లకూడదని భయపెడుతున్నారు. అంతేగాకుండా పురుషుల ప్యాంట్లను తొలగించి బలవంతంగా పంచలను వాళ్లే కట్టేస్తున్నారు. కొందరు మహిళా వ్యాపారులు కూడా ఈ పని చేస్తుండడంతో పురుష భక్తులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో పాటు రూ.200 విలువచేసే పంచను రూ.500 రూపాయలకు అంట గడుతున్నారు. పూజల నిబంధనలు తెలియక భక్తులు వ్యాపారులతో మోసపోతు న్నారు. పట్టణంలోని తేరువీధిలో ఉన్న కొందరు వ్యాపారులు మూడు పువ్వులు ఆరు కాయలుగా లాభాల పంట పండించుకుం టున్నారు. భిక్షాల గాలి గోపురం, శివయ్య గోపురం ద్వారా వచ్చే భక్తులు దోపిడీకి గురవుతున్నారు. స్వామి, అమ్మవార్ల అర్ధ మండపం దర్శనానికి, అభిషేకాలకు మాత్రమే సంప్రదాయ వస్త్రధారణ నిబంధన ఉంది. దీనిని సక్రమంగా అమలు చేయలేని అధికారులు రాహు-కేతు పూజ మండపాల్లో కూడా సంప్రదాయ వస్త్ర నిబంధన అమలు చేస్తున్నారు. దీనివల్ల ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అధికారులు, సిబ్బంది తీరు వల్ల మనస్తాపానికి గురవుతున్నారు. ఈ విధానం ఇలాగే కొనసాగితే రాహు-కేతు పూజలు ఆగిపోయే ప్రమాదం ఉంది. అంతేగాకుండా ఆలయ ఆదాయం కూడా గణనీయంగా పడిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంది. ఈ విషయంపై పత్రికల్లో.. టీవీల్లో వార్తలు వస్తున్నా స్థానిక కూటమి నాయకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పైగా దేవస్థానం అధికారుల నిర్ణయాలను సమర్థిస్తున్నారు. అధికారుల తీరు ఇలాగే ఉంటే రాహు-కేతు క్షేత్రం పేరు గతం గతః కానుంది. అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల ఆదాయానికి గండి పడే ప్రమాదం ఏర్పడింది. ఉన్నతాధికారులు, ప్రభుత్వం జోక్యం చేసుకోకుంటే భక్తుల రాక తగ్గిపోయే పరిస్థితి ఎదురు కానుంది. మరి అధికారులు ఏ మేరకు చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) రావడానికి మునుపు తెలుగుదేశం ప్రభుత్వం కూటమి మ్యానిఫెస్టోలోనూ అనేక ఎన్నికల వాగ్దానాలను ఆటో కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు 100 రోజులు పైగా గడుస్తున్నా హామీలేవి కూడా అమలు చేయడం లేదు కనీసం గుర్తు ఉన్నట్టుగా కూడా తెలపడం లేదు అందుకే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈరోజు తిరుపతిలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు రేపు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆటో కార్మికుల ఆందోళన కార్యక్రమా లకు రాష్ట్ర సమితి పిలుపునిచ్చిందని వారు అన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ఎంపీల ముట్టడికి పిలుపునివ్వాల్సి వస్తుంది అని వారు అన్నారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 21.. 31 తీసుకువచ్చి ఆటో కార్మికులపై పెను భారాలు మోపిందని దానిని వెంటనే రద్దు చేయాలని, అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని హామీ ఇచ్చారని. అలాగే ఈ చలానాలన్నిటినీ రద్దు చేశామని చెప్పి కార్మికులను మోసం చేసి ఆర్టీవో ఆఫీస్ కు ఎఫ్ సి కి వెళ్ళినప్పుడు ఈ చలానాలన్నీ మీరు కట్టాలి ఇంత బాకీలు ఉన్నారు కడితే తప్ప ఎఫ్ సి లు చేయమని చెప్పటం చాలా దుర్మార్గమని వారు అన్నారు. అలాగే ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ శివలు మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో హమాలి సంక్షేమ చట్టంతెస్తామని హామీ ఇచ్చారు. ఆ సంక్షేమ చట్టంలో వీధి వర్తక వ్యాపారస్తులను. ఆటో కార్మికులకు ట్యాక్సీ కార్మికులకు ట్రాన్స్ పోర్ట్ రంగంలో పనిచేసే వారందరినీ కలిపి అసంఘటిత రంగ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని అందుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు కార్మిక వర్గం ను కదిలించాలని వారు పిలుపునిచ్చారుఏఐటియుసి నగర అధ్యక్ష కే వై రాజా మాట్లాడుతూ తిరుపతిలో ప్రారంభమైన ఈ నిరసన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు ఏఐటియుసి శ్రీకారం చుడుతుందని ప్రభుత్వం మెడలు వంచి అయినా ఆటో కార్మికులకు న్యాయం జరిగేలా సంక్షేమ చట్టం సాధించబడేలా జీవో నెంబర్ 21.. 31 రద్దు అయ్యేలా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వాడు అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ తిరుపతి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్ వెంకటేష్ ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ శ్రీరాములు ఉదయ్ కుమార్.. ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాసులు ఏపీ బాల. నరసింహులు. సురేష్. రైల్వే బాల ప్రమీల సతీష్ రామచంద్రయ్య ఎల్ కె నాయుడు. వెంకటేష్, నాగరాజు. పార్వతి. కృష్ణ. భూపాల్. శేఖర్. యువరాజ్. రాజా. మురళి. రజని. అల్లా బకస్..తదితరులు పాల్గొన్నారు

కఠిన చర్యలు : ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి) జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరా యుడు జిల్లా వ్యాప్తంగా గతంలో దీపావళి సందర్భంగా జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని టపాసుల విక్రేతలు ఈ సంవత్సరం ముందస్తుగా పాటిం చవలసిన మార్గదర్శకాలను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి పండుగ చాలా పవిత్రమైన పండుగ చెడుపై మంచి విజయం సాధించి, గెలుపుకు ప్రతీకగా భావిస్తారని, సంపదలు చేకూరుతాయనే నమ్మకంతో ఎంతో పవిత్రంగా పూజా కార్యక్రమాలు చేస్తారన్నారు. దీపావళి పండుగను ప్రజలు ఉత్సాహంగా జరుపుకోవడానికి సన్నద్ధం అవుతున్నారని, భద్రతా పరమైన అంశాలపై అన్ని ఏర్పాట్లు చేసామని ప్రజలు తగిన జాగ్రత్తలతో పండగ జరుపుకోవాలన్నారు. గ్రీన్ క్రాకర్స్ ముసుగులో నిషేధిత రసాయ నాలతో తయారైన బాణాసంచా బాక్సులపై లేబుళ్లను మార్చి విక్రయం చినా, అక్రమంగా నిల్వ ఉంచినా, ప్రభుత్వ అనుమతి లేకుండా విక్రయిం చినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు దీపావళి సందర్భంగా బాణసంచా కొనుగోలుదారులు, అమ్మకం దారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలో స్థానికంగా మందుగుండు సామాగ్రి తయారుచేసే ప్రాంతాలు, దీపావళి మందుగుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు మరియు అమ్మకాలు జరిగే ప్రదేశాల పైన ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. 100/112 జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా మందు గుండు సామాగ్రి తయారీ చేసిన, విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే 100/112 కి గాని లేదా కంట్రోల్ రూమ్ 80999 99977 కు గానీ లేదా మీ దగ్గర లోని స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి. బాణాసంచా విక్రయించే దూకాణదారులు ఈ క్రింది నియమనిబంధనలను తప్పని సరిగా పాటించాలి:-ప్రభుత్వం నిర్దేశించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకొని నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్ని మాపక నిరోధక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆ పరిసరాల్లో ఏమి చేయాలో... ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి. చిన్న పిల్లలు బాణాసంచా దుకాణాల్లో విక్రయాలకు ఉంచకోరా దన్నారు. లైసెన్స్ లు కలిగిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్ర యాలు చేయాలన్నారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాణ సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా విక్రయాలు జరిపినా తయారుచేసినా వాటిని వినియోగించినా అటువంటి వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపిఎస్.తెలిపారు.

వ్యక్తిగత ఆరోగ్యమూ అవసరమే

(మొదటి పేజీ తరువాయి) విశ్రాంత సిబ్బంది, హోంగార్డ్స్ వారి కుటుంబ సభ్యుల కొరకు ఏర్పాటుచేయటం జరిగిందని తెలియజేశారు. పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, వారి డ్యూటీ సమయాలు కూడా చాలా భిన్నంగా ఉంటాయని, ఆహారం కూడా సమయానికి తీసుకోలేని పరిస్థితులు ఉంటాయని, విధి నిర్వహణలో వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించి, ఆరోగ్యపరమైన సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలలో నలుగురు పోలీసులు ప్రాణాలు విడవడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారి ఆరోగ్యం, మానసిక ప్రశాంతతపై దృష్టి పెట్టడం అవసరమని సూచించారు. పోలీసులపై వస్తున్న ఒత్తిడిని తగ్గించడానికి ఈ రోజు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, వారికి అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగిందని వివరించారు. మన పోలీసుల ఆరోగ్యం సురక్షితంగా ఉంటేనే ప్రజల భద్రత సురక్షితంగా ఉంటుంద అన్నారు. ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజల సేవకే అంకితమైన పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, ధ్యానం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా వైద్య శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ల పర్యవేక్షణలో పోలీసు శ్వేద మహిళల బ్యారక్ నందు రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని, అమరవీరుల స్ఫూర్తితో రక్తదాన శిబిరానికి తరలి వచ్చిన పోలీసులకు వీరితో పాటు పలువురు అధికారులు రక్తదానం చేసి, రక్తదానం చేసిన పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా ఎస్పీ ప్రశంసించారు. రక్తదానం మహా యజ్ఞం అని నమ్మే నేను, 21 సార్లు రక్తదానం చేశాను. మన శరీరం ఎంతో అద్భుతం, మనం తీసుకునే ఆహారం నుంచి అవసరమైన రక్తాన్ని సృష్టిస్తుంది. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, అవసరమైన వారికి జీవం కూడా అందించవచ్చు అని గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్. ఆర్.శివానంద కిషోర్, ఏ.ఆర్. డి.ఎస్.పి. మహబూబ్ బాష, జిల్లా ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు సుధాకర్, భాస్కర్, ఎస్సైలు, ఆర్.ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి) హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునేలా తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరం, రామచంద్ర పుష్కరిణి, శిల్పారామం, తిరుచానూరులోని ఆస్థాన మండపంలో ధార్మిక, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేయాలన్నారు. వాహనసేవల్లో పాల్గొనే ఇతర రాష్ట్రాల కళాబృందాల జాబితాను సిద్ధం చేయాలన్నారు. శుక్రవారపు తోటలో పుష్పప్రదర్శనశాలతోపాటు ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు చేపట్టాలని సూచించారు. బ్రహ్మోత్సవాల రోజులతోపాటు పంచమి తీర్థం నాడు నిరంతరాయంగా అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనసేవల్లో ఏనుగులు, అశ్వాలు, వృషభాల వద్ద శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాలన్నారు. భక్తులకు సరిపడా తాత్కాలిక, మొబైల్ మరుగుదొడ్లను అందుబాటులో ఉంచాలని, మెరుగ్గా పారిశుద్ధ్యం ఉండాలని ఈవో ఆదేశించారు. భక్తులకు వైద్య సేవలందించేందుకు వైద్యులు, పారామెడికల్ సిబ్బందితోపాటు అంబులెన్సులు, మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. టిటిడి నిఘా, భద్రతా అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పంచమితీర్థం రోజున భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు అదనపు సిబ్బందిని నియమించాలని, ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, సిసిటివిల ద్వారా భద్రతను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఇతర తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 40 వినతులు

- కమిషనర్ ఎన్. మౌర్య



విశాలాంధ్ర - తిరుపతి : నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కు 40 వినతులను వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ప్రజల నుండి వచ్చిన వినతులు ఆయా విభాగాల అధికారులు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ పల్లి, తహసీల్దార్ కార్యాలయం సమీపంలో కొన్ని రోడ్లు, మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాలని కార్పొరే టర్ ఆరని సంధ్య కోరారు. వీధి కుక్కలు దాడి చేస్తున్నాయని నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, కారుణ్య నియామ కాలో ఉద్యోగం ఇప్పించాలని, సి.టి.ఓ లేఅవుట్ నందు జింకలు, తదితరులు వస్తున్నాయని నియంత్రించాలని, బి.ఎల్. ఓ తనకు ఎపిక్ కార్డు ఇవ్వకపో వడంతో పి.ఎఫ్. మంజూరుకు అంతరాయం కలుగుతోంది పరిష్క రించాలని కమిషనర్ ను కోరారు. అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన కమిషనర్ ఆయా విభాగాలు అధికారులకు అర్జీలను కేటాయించారు. అన్ని అర్జీలను వీలై నంత త్వరగా పరిష్కరించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశి ంచారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్స్ సేతు మాధవ్, రవి, డి.సి.పి. మహపతి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి . ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

రేపు తిరుపతిలో బాలలపై ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై సదస్సు

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల కాలంలో బాలలపై జరుగుతున్న ఆన్ లైన్ మోసాలు, వేధిం పులు మరియు సైబర్ నేరాల పై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ వారి నేతృత్వంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఒక రోజు సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. ఇటీవల కాలంలో కొంతమంది బాలలు ఆన్లైన్ మోసాలు, డ్రగ్స్ రాకెట్ లో ఇరుక్కొని వాటిని సరఫరా చేస్తూ చెడు స్నేహాలు కు, దురలవాట్లుకు బానిసై తమ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారని మరియు అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్నారని ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని తిరుపతి ,విజయవాడ మరియు విశాఖ పట్నంలో ఇటువంటి సద స్సులు నిర్వహించాలని నిర్ణయించడము జరిగిందనీ అందులో భాగంగా తిరుపతి లో భీమాస్ హోటల్ లో ఈ సదస్సును రేపు (29-10-2024) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు చైర్మన్ అప్పారావు తో పాటు కమిషన్ సభ్యులు జంగం రాజేంద్ర ప్రసాద్ , రాయలసీమ ప్రాంతానికి మరియు నెల్లూరు జిల్లా కు సంబంధించిన జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షులు ,మిషన్ వాత్సల్య అధికారులు మరియు శ్రీబాలాజీ తిరుపతి జిల్లాకు చెందిన సైబర్ నేరాల పర్యవేక్షణ చేస్తున్న పోలీసు సిబ్బంది ,స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాల్గొంటారని తద్వారా రూపొందించబడిన విషయాలను నివేదిక రూపంలో తదుపరి చర్యలుకు ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

ఈ దీపావళి ప్రజల్లో మరింత వెలుగులు నింపాలి

: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి : చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు దీపావళి పండుగ అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ప్రజలు కుల, మత, వర్గ బేధాలు విడిచి దీపావళి పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. సోమవారం ఉదయం 40,41వ డివిజన్లలో పనిచేసే మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు జనసేన నాయకుడు హరిశంకర్ ఏర్పాటు చేసిన టపాకాయల ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణీ అందచేశారు. ప్రతికూల శక్తులను ఈ దీపావళి తొలగించి ప్రజలకు నూతన వెలుగులు తీసుకురావాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. నరకచతుర్దశి తరువాత జరిగే ఈ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ లో భాగంగా టపాకాయల ను కాల్చడాన్ని తగ్గించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి, సుబ్బారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులచే రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-తొట్టంబేడు: పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరిం చుకుని సోమవారం శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల ఎంజీఎం ఆస్పత్రిలో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో శ్రీకాళహస్తి డివిజను పరిధిలో గల వంద మందికి పైగా పోలీసులు రక్తదా నం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి, ఎంజీఎం ఆస్పత్రి డైరెక్టరు గుద్దూరు మయూర్ మాట్లాడుతూ... భారత దేశ రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు మరువ లేనివ న్నారు. ఈ స్ఫూర్తిని భారత దేశంలోని ప్రతి పౌరుడు అలవరచుకుంటే మంచిదని వారు అభిప్రాయపడ్డారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఈ అమర వీరుల సంస్మరణ దినోత్స వాన్ని గురించి తెలపాలన్నారు. కాగా ఈ రక్త దాన శిబిరానికి సహాయ పడిన ఎంజీఎం డైరెక్టర్ గుద్దూరు మయూర్ కు పోలీసు శాఖ తరపున ధన్యవాదాలుతెలిపారు. ఈ రక్త దాన శిబిరంలో శ్రీకాళహస్తి డీయస్పీ నర సింహ మూర్తి, ఒకటవ పట్టణ సీఐ గోపి, రెండవ పట్టణ సీఐ వెంకటేశులు, గ్రామీణ సీఐ రవినాయక్, బుచ్చినాయుడుకండ్రిగ సీఐ తిమ్మయ్య, ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - పలమనేరు : మండలంలోని జరవారి పల్లి గ్రామం కాపు పల్లి గ్రామం నుండి టి.కుమార్, ఎస్. హేమంత్ కుమార్ లు పలువురు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.రూరల్ మండల అధ్యక్షులు మోతుకూరు నాగరాజు మరియు గంగవరం మండలం అధ్యక్షులు మంజుల చంద్ర ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరినట్టు వారు సోమవారం తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి మరియు అదినాయకుడు పవన్ కళ్యాణ్ నిబద్ధత, రాజకీయ చతురత,ఆడ పడుచులపై ఆయన చూపే చొరవ,బావితరాల భవిష్యత్తు కోసం ఆయన వేసే అడుగులు, ఇప్పటి పరిస్థితులల్లో సమస్యలపైన ఆయన పోరాట పటిమ మరియు రాజకీయ చరిత్రలోనే పంచాయితీ రాజ్ శాఖ లో జరగని అభివృద్ధి చేసి చూపిస్తున్న అలాగే ఆయనకు అప్పచెప్పిన శాఖ లను పటిష్టంగా నడుపుతున్న తీరు ఇవన్నీ నచ్చి పార్టీ లో చేరామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రూరల్ మండల ఉపాధ్యక్షులు భువనేశ్వరి మాధవ , జనసేన సీనియర్ నాయకులు రామచంద్ర, జనసైనికులు పాల్గొన్నారు.

కౌండిన్యానదిపై వంతెన నిర్మించి

రోడ్డు సౌకర్యం కల్పించాలి

- కలెక్టర్కు జిల్లా రైతు సంఘం వినతి

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు రూరల్ మండలం లోని పెంగరగుంట,పంచాయితీ లోని మొసలి మడుగు మరియు ఏటి గడ్డ యానాదుల కాలనీ వాసులకు,కౌండిన్యానదికి సమీపాన, ఇరువైపుల మరి కొన్ని గ్రామాలకు గత కొన్ని దశాబ్దాలుగా నదిపై వంతెన లేక అష్టకష్టాలు పడుతున్నారని కౌండిన్య నది పై వంతెన నిర్మించి దారి సౌకర్యం కల్పించాలని సోమవారం జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు ఉమాపతి నాయుడు కలెక్టర్ కు కలెక్టరేట్ లో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముసలిమడుగు,ఏటిగడ్డ, యానాది కాలనీ గ్రామాల మధ్యన న కౌండిన్యానదికి చెక్ డ్యాం నిర్మించారు. నదిలో నీరు ప్రవహించడం వలన, నదిని దాటి పోలేక, గత కొన్ని సంవత్సరాలుగా రాకపోకలు లేక క్రిష్ణా పురం మీదుగా 15 కిలోమీటర్ల దూరం వెళ్ళి అటు పలమనేరుకు ఇటు మొసలి మడుగు తదితర గ్రామాలకు రావాలని 50 రూపాయలు ఖర్చు పెట్టుకుని ఇబ్బందులు పడుతూ రావాల మొసలిమడుగు గ్రామంలో సుమారు 150 కుటుంబాలకుపైన ఉన్నారు. ఏటి గడ్డ గ్రామంలో యానాదులకు చెందిన 70 కుటుంబాలు ఇతర బీసిలు అక్కడున్న మరికొంతమంది రైతులు 80 కుటుంబాలపైన ఉన్నారు. ఈ గ్రామాలకు సమీపంలో మరి కొన్ని గ్రామాల ప్రజలంతా మొసలి మడుగు గ్రామం మీదుగా అటు తమిళనాడుకు ఇటు పలమనేరుకు వెళ్ళాలంటే, మొసలి మడుగు గ్రామానికి నేరుగా రావాలంటే అర్ధ కిలోమీటరు మాత్రమే కానీ ప్రస్తుతం కౌండిన్యానదిలో నీరు ఉన్నందున ఏటిగడ్డ గ్రామంలో చదువుకునే విద్యార్థులు రాలేక ఇంటివద్దనే ఉంటున్నారు..ఏటికి ఇరువైపులా అనేక గ్రామాలు ప్రజలు మరియు రైతులందరికీ నదికి ఇరువైపులా వ్యవసాయ భూములకు వెళ్ళాలంటే ఈ దారిలోనే వెళ్ళాలి. ఈ దారిలో కౌండిన్యానది ఉండుటవలన అనేక గ్రామాల ప్రజలకు రాకపోకలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.రైతులు పంటలు చేసుకునేందుకు విత్తనాలు ఎరువులు ఫలసాయ,కూరగాయల,పాలు,ఇటువంటివి ప్రతినిత్యం నిత్యావసరాల కొరకు వెళ్ళేవారు,వి ద్యార్థులు,అనారోగ్యంతో ఆసుపత్రి వెళ్ళేందుకు,చుట్టుపక్కల వారంతా మొసలి మడుగు రోడ్డు మార్గానికి వచ్చి పలమనేరు కు వెళ్ళాల్సిందే ఈ కౌండిన్యానదిపై వంతెన నిర్మాణం చేపడితే, నదికి ఇరువైపుల ఉన్న గ్రామాలకే కాకుండా ఈ రోడ్డుకు ఇరువైపులా అనేక గ్రామాల ప్రజలకు, రైతులకు కూడా ఈ రోడ్డు ద్వారానే దగ్గరగా అటు తమిళనాడుకు ఇటు పలమనేరుకు వెళ్ళేందుకు అందరికి చాలా వరకూ రవాణా సౌకర్యాలు కలుగుతాయి. కానీ ఏటి గడ్డ యానాదులు ఇతర సమీప ప్రజలకు అత్యవసర అనారోగ్య పరిస్థితుల్లో ఆసుపత్రికి రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు.వీరి గోడును పట్టించుకునేవారే లేరు. కావున మీ దయతో ఈ ప్రాంత ప్రజలకు రైతులకు ,రాకపోకల కొరకు కౌండిన్యానదిపై వంతెన ఏర్పాటు చేపట్టి సముద్ర పల్లి వద్ద నున్న గోవర్ధన్ పాలు డెయిరీ నుండి ఏటి గడ్డ గ్రామం మీదుగా మొసలి మడుగు గ్రామం వరకూ రోడ్డు సౌకర్యాన్ని,వెంటనే కల్పించి ఈ ప్రాంత ప్రజలను, రైతులను ఆదుకోవాలని కోరారు.

అభిషేక ప్రియా మృత్యుంజయా పాహిమాం...!

విశాలాంధ్ర - చౌడేపల్లి : స్థానిక మృత్యుంజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు అభిషేక ప్రియుడు అయిన మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులు కుమారస్వామి మహేష్ ల ఆధ్వర్యంలో అభిషేకాలు అర్చనలు గావించారు రాష్ట్రం నుంచి కాకుండా తమిళనాడు కర్నాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి అర్చన అభిషేక పూజల్లో పాల్గొన్నారు వారికి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

మధ్యాహ్నం భోజనం కార్మికులకు మెనూ చార్జీలుపెంచాలి

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మధ్యాహ్నం భోజనం కార్మికులు,సోమవారం తమసమస్యలపై మండల విద్యాశాఖ అధికారికి అర్జీ అందజే శారు. ఈసంద ర్భంగా మధ్యాహ్నం జిల్లా కార్యదర్శి కే విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం భోజన కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అని తెలిపారు.అందులో భాగంగా, నాయుడు పేట పట్టణమునందు నిరసన కార్యక్రమాలు చేపట్టాము అని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులు వెట్టిచాకిరి చేస్తున్నారని వారి న్యాయమైన కోరికలు తీర్చాలని డిమాండ్ చేశారు.మెనూ చార్జీలు ఒక విద్యార్థికి 20 రూపాయలు ఇవ్వాలని కోరారు. 9,10తరగతి విద్యార్థుల కు భోజనం వండి పెట్టినందుకు వారికి వేతనాలు ఇవ్వాలని కోరారు. వంట తయారీకి గ్యాస్ ప్రభుత్వం సరఫరా చేయాలని కోరారు. ప్రభు త్వం తమకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,రాజకీయ వేధింపులు అరికట్టా లని డిమాండ్ చేశారు.ఎం ఈ వోలు రెండు నెలలకు ఒకసారి సమావే శాలు ఏర్పాటు చేసి,జాగ్రత్తలు తెలియజేయాలి అని కోరారు. ఈకా ర్యక్రమంలో వానమ్మ, మల్లికా, వెంకటేశ్వర్లు, మణి, రజియా పాల్గొన్నారు.

బోయకొండపై మార్పులు తీసుకురావాలి : బిజెపి

విశాలాంధ్ర - చౌడేపల్లి : జిల్లా లో శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ గంగ మ్మ దేవస్థానంలో పాలనలో మార్పులు తీసుకురావాలని మండల బిజెపి అధ్యక్షుడు కడియాల మనోహర్ రాయల్ సూచిం చారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడు తూ ఆదివారం తలకాయల వేలం పాట వద్ద జరిగిన ఘర్షణ లో గాలివీడుకు చెంది న భారత సైనికుడు సురేష్ రెడ్డి అతని అను చరులకు గాయాలైన విషయం తెలిసిందే అన్నారు సురేష్ రెడ్డిగత 15 సంవత్స రాలు గా దేశ సరిహద్దులలో జవాన్ గా పనిచేస్తున్నారన్నారు తన మొక్కు తీర్చుకోవడానికి వచ్చిన జవాన్ అతని బంధువుల పై విచక్షణారహితంగా బలిపీఠం వద్ద దాడిచేయడం దారుణమన్నారు దీనిని ప్రతి భారతీయుడు విమర్శించాల్సిన అవసరం ఉందన్నారు ఈ విషయం తెలిసిన వెంటనే దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి సత్వరమే స్పందించి ఈ ఘర్షణ లో గాయపడిన సురేష్ రెడ్డి లతో మాట్లాడి విషయాన్ని సద్దుమణిగించారన్నారు అలాగే బాధితులకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ 50వేలు ఇప్పించడం జరిగిం దన్నారు. సంతోషమే ఐతే ఈ విధముగా యాత్రికులు భక్తుల పైన దాడులు చేయడం అధికంగా వసూలు చేయడం ఏంటని ప్రశ్నిం చారు. ఈ విష యం పై వెంటనే ఆలయ కార్యనిర్వా హణాధికారి టెండర్ రద్దు చేసి ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకుండా చూసుకో వాలన్నారు ఈ సమావేశంలో ఐటి సెల్ కన్వీనర్ గంధో డి ప్రవీణ్ నీలం రెడ్డి రెడ్డెప్ప శేఖర్ జనసేన నాయకులు గంధోడి చరణ్ రాయల్ రాఖీ నరేష్ తదితరులు హాజరయ్యారు.

పెనుమూరులో నేడు ప్రజా వేదిక

విశాలాంధ్ర-పెనుమూరు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉపాధి హామీ ఏపీవో గుణశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ గత పది రోజులుగా అన్ని అన్ని పంచాయతీలలో జరిగినటువంటి సామాజిక తనిఖీ లెక్కలను ప్రజా వేదికను నిర్వహించి అందులో వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జీడీ నెల్లూరు ఎమ్మెల్యే వి.ఎం థామస్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అలాగే మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు అనధికారులు, కూలీలు తదితర సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

మురికి కాలువల్లో వర్షపు నీటిని తొలగించండి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని 1వార్డు లో మురికి కాలువల్లో వర్షం నీరు ఎక్కువ ఉన్నందున ఆ సమస్యను పరిష్కరించాలంటూ పురపాలక కమిషనర్ చిన్నయ్యను సూళ్లూరుపేట సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో కలవడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ 1, 2 రోజులు సమస్యను పరిష్కరిస్తాను అని తెలిపారు. ఈ కర్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆనందబాబు, తొండా అశోక్ బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వంతో ఐదు లక్షలు బీమా వర్తిస్తుంది

టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు మాధవులు నాయుడు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్య కర్తకు ఐదు లక్షలు బీమా సౌకర్యంతో పాటు, చని పోయిన కార్యకర్తకు వెంటనే మట్టి ఖర్చులకు పదివేలు ఆర్థిక భరోసా అందిస్తున్న జాతీయస్థాయిలో ఏకైక పార్టీ టిడిపి అని ఆ పార్టీ జాతీయ టిడిపి ఉపాధ్యక్షుడు వెంపటి. మాధవులు నాయుడు తెలిపారు. సోమవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామమైన గోవర్ధనగిరి లోని స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ సభ్యత్వ నమోదు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో సభ్యత్వ నమోదును మాజీ ఏఎంసీ చైర్మన్, క్లస్టర్ ఇంచార్జ్ ఇళంగోవన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఇళంగోవన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తోడ్పాటుతో గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఆయా గ్రామ కమిటీ అధ్యక్షులు సమక్షంలో కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అధికారం చే పట్టిన 100 రోజుల్లోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేకూర్చడంతో పాటు సంక్షేమం అభివృద్ధి పై పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్న సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టిని అంతర్జాతీయ స్థాయి నాయకులు సైతం ఆశ్చర్య ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారని వివరించారు కార్యక్రమం లో మాజీ ఏఎంసీ చైర్మన్, క్లస్టర్ ఇంచార్జ్ ఇళంగోవన్ రెడ్డి తో పాటు రాష్ట్రపతి అవార్డు గ్రహీత మాజీ సర్పంచ్ పద్దు రాజు, సర్పంచ్ లు మనోహర్, సతీష్ నాయుడు, నాయకులు రవీంద్ర నాయుడు, ఎంఎస్ రవి, విజయ్ కుమార్ నాయుడు, కొల్లపురి రెడ్డి, క రీ వర్దన్, శరవణ, గోపి, పద్మనాభ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అష్ట బంధన కార్యక్రమం

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని ఎల్కేపివురు పంచాయతీ కలికిరి కొండ కింద దిగువ ఉన్నటువంటి వైకుంటపురం నందు శ్రీ భూదేవి శ్రీదేవి మహావిష్ణువు అష్ట బంధన సంప్రోక్షణ కార్యక్రమం వైభవంగా నిర్వహించినట్లు శ్రీ కంచి కోటి కామ పీఠాధిపతి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం అడవిపల్లె గ్రామం నందు ఉన్నటువంటి వైకుంతపురంలో శ్రీ మహావిష్ణు ఆలయాన్ని సందర్శించి ఆలయ నిర్మాణం జరిగి కొన్ని సంవత్సరాలయినందువలన అష్ట బంధన మరియు మహా సంప్రోక్షణ కార్యక్రమం ఆలయ శిఖర కలసస్థాపన నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, ఎన్.టి.వెంకటేశ్వర చౌదరి, మాజీ ఎంపీ పెదబాబు నాయుడు, రుద్రయ్య నాయుడు, రెడ్డప్ప తదితర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఆచార్య భరద్వాజ సేవా సంస్థచే

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: ఆచార్య భరద్వాజ సేవాసంస్థ, సూళ్ళూరుపేట వారు సాయినగర్ గిరిజన ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు గత 7సంవత్సరాలుగా సంక్రాంతికి, దీపావళికి నూతన వస్త్రాలు అందజేస్తూ వస్తున్నారు. అదేవిధంగా ఆచార్య ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ 86వ జయంతిని పురస్కరించుకుని మరియు దీపావళికి ముందస్తుగా 46మంది విద్యార్థినీ విద్యార్థులకు నూతన వస్త్రాలు, టపాసులు మరియు స్వీట్స్‌ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు. బాల చంద్రశేఖర్, ఉపాధ్యాయుడు కృష్ణ తేజ మరియు ఆచార్య భరద్వాజ సేవాసంస్థ సభ్యులు ఎం.ఎం.చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రాత్రి వేళ ఇసుక రవాణా ఆపండి

కార్మిక సంఘాల నేతల డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం కొందరికి చుట్టంగా మారిందని... రాత్రి వేళ ఇసుక తవ్వకాలకు చెక్ పెడితే అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం వద్ద ఇసుక అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ నాయకులు సోమవారం నిరసన తెలిపారు. ఇసుక విధానంపై ప్రభుత్వ శాఖల పర్యవేక్షణ కొరవడటంతో సరిహద్దులు దాటుతోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఆరోపించారు. స్థానిక అవసరాల పేరుతో కొందరు రాత్రిళ్లు కూడా ఇసుక తవ్వకాలు చేస్తున్నారని... తద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. ఈ క్రమంలోనే దొమ్మరపాలెం వద్ద అతివేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టి చియ్యవరంకు చెందిన తండ్రీ, కొడుకులు మృతి చెందినట్లు గుర్తు చేశారు. మృతుల కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం, రెండెకరాల సాగుభూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక రవాణా, తవ్వకాలు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల్లోపే జరిగేలా స్థానిక ఎమ్మెల్యే అధికారులకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, తహశీల్దార్ అనుమతి ఉంటేనే ఇసుక రవాణాకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కోరారు. స్థానిక అవసరాల పేరుతో తీసుకెళుతున్న ఇసుక నిజమైన లబ్దిదారులకే చేరుతుందో లేదో అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు వైఎస్ మణి, ఐఎఫ్టీయూ నాయకుడు జాకీర్, సీఐటీయూ నాయకులు గంధం మణి, కుమార్, రంగయ్య, వెంకటేష్, అన్వర్ బాషా, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో

జీవీఎస్ పాఠశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక రెండవ పట్టణంలోని జీవీఎస్ పాఠశాలల విద్యార్థులు జన విజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో తిరుపతిలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ సైన్స్ మీద అవగాహన కలిగించుట కొరకు మూఢనమ్మకాలను నిర్మూలించడం కోసం గత 34 సంవత్సరాలుగా చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలలో జరుగుతుందని తెలియజేశారు. మండల స్థాయిలో మొదటి బహుమతి అదేవిధంగా జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించిన శ్రీ జీవీస్ శంకరయ్య మెమోరియల్ హై స్కూల్ విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా చక్కటి ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన కలిగించడం కొరకు జన విజ్ఞాన వేదిక వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము, ఉపాధ్యాయులు మల్లికార్జున, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు చెంచు నారాయణ, ప్రభాకర్, సుమన్ రెడ్డి, రజనీకాంత్, సురేష్ పాల్గొన్నారు.

445వ నేత్రదాతగా మేడా పిచ్చయ్య

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు చెందిన ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో భాగంగా సూళ్లూరు పేట, పార్క్ వీధి వాస్తవ్యులు మేడా పిచ్చయ్య (68) మరణానం తరం వారి కార్నియాలను, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో సేకరించి చెన్నై శంకరనేత్రాలయ వారికి అందజేయడం జరిగింది. వీరు మరణించినా నేత్రదానం ద్వారా ఇద్దరు శరీరాలలో జీవించే ఉంటారు. ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో 445వ నేత్రదాతగా నిలిచారు అని ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు ఎం.ఎం.చంద్రబాబు తెలిపారు.

రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు.. రోజూ ప్రమాదాలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డు వైపుకు వాలి ఉండటంతో తరచూ ప్రమాదాలు రాత్రి సమయంలో జరుగుతూ ఉందని స్థానికులు వాపోతున్నారు. అదేవిధంగా సురేంద్ర నగరం క్రాస్ రోడ్ నుంచి అమ్మపల్లి క్రాస్ రోడ్ వరకు సింగల్ రోడ్డు ఉండడంతో మరి ఎక్కువగా ద్విచక్ర వాహనాలు ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. సాధారణంగా ప్రభుత్వం రోడ్లు భవనాల శాఖ అధికారులు సంవత్సరానికి ఒకసారి టెండర్ల పిలిచి రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేసేవారు అలా చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చునని ప్రయాణికులు అంటున్నారు. ప్రమాదాల్ని అరికట్టాలంటే పిచ్చి మొక్కలు తొలగించి ప్రాణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టి కోరుతున్నారు.

టిడిపి సభ్యత్వంతో కుటుంబానికి భరోసా

విశాలాంధ్ర-కోట: తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి బీమా భరోసా ఉంటుందని జిల్లాకేంద్ర సహకార బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు చిల్లకూరు. దశరదరామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పుచ్చలపల్లి, దైవాలదిబ్బ,దొరువుకట్ట గ్రామాలలో సోమవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దొరువుకట్ట గ్రామంలో జరిగిన నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వంద రూపాయలు చెల్లించి టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఐదులక్షల బీమా రక్షణగా ఉంటుందన్నారు. గతంలో రెండులక్షల రూపాయలు వరకు ఉన్న బీమాసౌకర్యాన్ని ఇప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలను దృష్టిలో పెట్టుకుని 5 లక్షల వరకు పెంచారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పాదర్తి కోటేశ్వరరెడ్డి గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదిమూలం పై సస్పెన్షన్ ఎత్తివేయండి

జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్ కు పిచ్చాటూరు నాయకులు విజ్ఞప్తి

విశాలాంధ్ర-పిచ్చాటూరు : సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పై వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్ రెడ్డి, తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కోరారు. ఈ మేరకు సోమవారం తిరుపతి లో జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్ ను ఇళంగోవన్ రెడ్డి ఆధ్వర్యంలో పిచ్చాటూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సస్పెన్షన్ లో ఉండడం వల్ల తమలాంటి నాయకులతో పాటు పార్టీ క్యాడర్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సైతం ఆగిపోతున్నాయని మంత్రికి వివరించారు. ఎమ్మెల్యే పై వెంటనే సస్పెన్షన్ ఎత్తివేసి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలను చురుగ్గా ప్రజలకు తీసుకెళ్లడానికి సహకరించాలని వారు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జయచంద్ర నాయుడు, పద్దు రాజు, బుజ్జి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెలుగులో కుంభ కోణంపై డైరెక్టర్ విచారణ

విశాలాంధ్ర-బాలాయపల్లి: బాలాయపల్లి లో పొదుపు నిధులను దుర్వినియోగం ఆరోపణలపై సెర్ప్ సీఈఓ ఆదేశాలతో రాష్ట్ర ఉన్నతి డైరెక్టర్ సీహెచ్ రాజా ప్రతాప్ సోమవారం విచారణ చేపట్టారు.మండల కేంద్రమైన బాలాయపల్లి వెలుగు పథకంలో గతం లో భారీ అవినీతికి పాల్పడి పొదుపు నిధులు దుర్వినియోగం చేసిన కమ్యూనిటీ కో ఆర్డినేటర్ పునర్ నియామకం పై సామాజిక కార్యకర్త చెన్నూరు మస్తాన్ సెర్ప్ సీఈఓ వీర పాండ్యన్ కు ఫిర్యాదు చేశాడు.సీఈఓ ఆదేశాల మేరకు ఉన్నతి డైరెక్టర్ రాజా ప్రతాప్ సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం కు చేరుకొని రికార్డులను పరిశీలించారు.సంబంధిత సిబ్బంది,ఫిర్యాదు దారుడు,వీవోఏ లు,మహిళా సమాఖ్యలను విచారణ చేసి వివరాలు సేకరించారు. ఈ విచారణ లో ఫిర్యాదు దారుడు చెన్నూరు మస్తాన్ పలు ఆరోపణలకు సంబంధించి ఆధారాలను విచారణ అధికారికి సమర్పించారు.లక్షలాది రూపాయలు పొదుపు సొమ్ము స్వాహా చేసిన సీసీ పై గతంలో వాస్తవాలు విచారించిన వెలుగు అధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ప్రస్తుతం అదే సీసీ రాజకీయ పలుకుబడితో తిరిగి బాలాయపల్లి లో విధులకు చేరారన్నారు.ఈ కారణంగా దుర్వినియోగం అయిన నిధులు రాబట్టడం లో పెండింగ్ లో ఉన్న విచారణ కుంటుపడే అవకాశం ఉందని పేర్కొన్నారు.పొదుపు నిధులను రికవరీ చేసి ప్రభుత్వానికి జమ చేయించి పొదుపు మహిళల కు న్యాయం చేయాలని మస్తాన్ విజ్ఞప్తి చేశాడు.ఈ సందర్భంగా విచారణ అధికారి రాజా ప్రతాప్ మాట్లాడుతూ బాలాయపల్లి పొదుపుసంఘాల నిధులు దుర్వినియోగం,నిబంధనలకు విరుద్ధంగా నగదు బదిలీల పై విచారణ చేపట్టడం జరిగిందన్నారు.గతంలో కూడా జిల్లా అధికారులు ఇదే అంశాలపై విచారణ జరిపి వాస్తవాలను ధ్రువీకరించి ఉన్నారన్నారు.పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) సీఈఓ ఆదేశాల తో పునర్ విచారణ జరిపినట్లు తెలిపారు.వచ్చిన ఆరోపణలలో వాస్తవాలు ఉన్నట్లు ప్రాధమికంగా విచారణ ద్వారా తెలిసిందని వెల్లడించారు.వివిధ అంశాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా లేని విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. సమగ్రంగా, పారదర్శకంగా విచారణ చేపట్టి సంబంధిత విచారణ నివేదికను సెర్ప్ సీఈఓ గారికి తదుపరి చర్యల నిమిత్తం అందజేస్తామని తెలియజేశారు.ఈ విచారణ లో వెలుగు సిబ్బంది, సీసీలు, మహిళా సమాఖ్య సభ్యులు, వీవోఏలు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం.. ఆరుగురు అరెస్ట్

- గంజాయి విక్రయం, సరపరా చేస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తాం
- డిఎస్పి పార్థసారథి

విశాలాంధ్ర-కుప్పం: చిత్తూరు జిల్లా ఎస్.పి మణికంఠ ఛందోలు ఆదేశాల మేరకు గంజాయి మరియు ఎన్‌డిపిఎల్ అక్రమ వ్యాపారము మరియు సరఫరా చేయు వ్యక్తులపై నిఘా ఉంచడమైనది అని డిఎస్పి బి.పార్థసారథి అన్నారు. 27, 28 తేదీలలో జే.మల్లేష్ యాదవ్, కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో, రాళ్లబూదుగూరు పిఎస్ ఎస్సై, ఐ.నరేష్, గుడుపల్లి పిఎస్ ఎస్సై డి.శ్రీనివాసులు, శాంతీపురం, రామకుప్పం రెవిన్యూ అధికారులు వారి సిబ్బందితో పాటుగా 4 ప్రాంతాలలో దాడిచేసి గంజాయి వ్యాపారము, సాగు మరియు సరఫరా చేయు వ్యక్తులపై దాడులు చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు డిఎస్పి బి.పార్థసారథి తెలిపారు. శాంతీపురం మండలం, అబకలదొడ్డి గ్రామానికి చెందిన చంద్రప్ప యొక్క వ్యవసాయ పొలములో తనిఖీలు చేయగా, అక్కడ చంద్రప్ప అను వ్యక్తి తనకు చెందిన వ్యవసాయ పొలములో గంజాయి చెట్లను పెంచుకొని, అక్రమ వ్యాపారం చేస్తూ ఉండటంతో, వారి పొలం లో 05 కేజీల గంజాయి మొక్కలను స్వాధీనము చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడమైనది. 27వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు, చిత్తూరు జిల్లా, రామకుప్పం మండలం, వీర్నమల పంచాయతి, గురుకులమదుగు గ్రామంలోని క్రిష్ణన్ అనునతడి ఇంటి వద్ద అరెస్టు చేసి ముద్దాయి వద్ద నుండి సుమారు 15 కేజీల గంజాయి (పచ్చి ఆకులు) మరియు ఎండిన గంజాయి ఆకులు 400 గ్రాములను స్వాధీనము చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడమైనది. 28వ తేదీ ఉదయం 8.00 గంటలకు, చిత్తూరు జిల్లా, రామకుప్పం మండలం, సింగసముద్రం పంచాయతి, కుప్పగానిపల్లి గ్రామంలోని ముద్దాయి జయప్ప అనునతడి పొలం వద్ద తనిఖీలు చేయగా, తన వ్యవసాయ పొలములో గంజాయి చెట్లను పెంచుకొని, అక్రమ వ్యాపారం చేస్తూ ఉండటంతో, వారి పొలంలో 14 కేజీల గంజాయి మొక్కలను స్వాధీనము చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడమై నది. 28వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు, చిత్తూరు జిల్లా, రామకుప్పం మండలం వీర్నమల పంచాయతి, గురుకుల మదుగు గ్రామంలోని ముద్దాయిలు అయిన గోవిందస్వామి, రాజు కందస్వామి అను వారి పొలం వద్ద తనిఖీలు చేయగా, వారి వ్యవసాయ పొలములో గంజాయి చెట్లను పెంచుకొని, అక్రమ వ్యాపారం చేస్తూ ఉండటంతో, వారి పొలం లో 50 కేజీల గంజాయి మొక్కలను స్వాధీనము చేసుకొని, వారి వద్ద 800 గ్రాముల ఎండు గంజాయి కొని వ్యాపారం నిమిత్తం తీసుకెళు_న్న వినోద్, దేవరాజపురం, కుప్పం మండలం వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి బి.పార్థసారధి తెలిపారు. కుప్పం నియోజక వర్గం లో గంజాయి చెట్లను పెంచుకొని, అక్రమ వ్యాపారం చేసేవారి పై ప్రత్యేక నిఘా ఉంచడం అయినది,కాబట్టి గంజాయి ని సాగు చేసిన, అమ్మిన సేవించిన రవాణా చేసిన ఎన్ డి పి ఎస్ యాక్ట్ -1985 ప్రకారం చర్యలు తీసుకొని, నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుంది. యువతకు గంజాయి సేవించి, వారి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని వారికి వారి తల్లితండ్రులకు మా మనవి చేస్తున్నామని డిఎస్పి తెలిపారు.

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివార్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాల్లో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రాశనాయానం నిర్వహించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర ప్రతిష్ఠ నిర్వహించారు. పవిత్రోత్సవాల కారణంగా అక్టోబరు 28 నుంచి 30వ తేదీ వరకు కల్యాణోత్సవం, అక్టోబరు 29న స్వర్ణపుష్పార్చన, అక్టోబరు 30న అష్టోత్తర శతకలశాభిషేకం సేవలు ఆర్జితసేవలను టీటీడీ రద్దు చేసింది. గృహస్తులు(ఇద్దరు) రూ.500 చెల్లించి పవిత్రోత్సవాల ఆర్జితసేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక పవిత్రం, ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఆలయ అర్చకులు, భక్తులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆక్రమణలు ఆపండి మహాప్రభో

విశాలాంధ్ర-బాలాయపల్లి: ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారయ్యా అంటూ మండలంలోని సిద్దాగుంట గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త కాల్తి రెడ్డి రాఘవ రెడ్డి సోమవారం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వెంకటగిరి పట్టణం బంగారు పేటకు చెందిన కొందరు సిద్దగుంట లో మేత పోరంబోకు భూమిని ఆక్రమించడంతో అప్పట్లో గ్రామస్థులు అందరూ అడ్డుకోవడం జరిగిందన్నారు. అదే భూమిని బంగారు పేటకు చెందిన మరి కొందరు ఇప్పుడు ఆక్రమిస్తున్నారన్నారు. విచారణ జరిపి అక్రమణలను అడ్డుకుని గ్రామం లోని ప్రభుత్వ భూమి ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో వెంకటరమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్యులకు టిడిపి సభ్యత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని నెహ్రూ వీధిలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ టెస్ట్ బోర్డ్ నెంబర్ వాకిచర్ల గుర్రప్ప శెట్టి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ సభ్యులు తెలుగుదేశం పార్టీలో నమోదు కార్యక్రమం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్ట్ బోర్డ్ నెంబర్ కాసరం రమేష్ మాజీ అవార్డు కౌన్సిలర్ మునికృష్ణ, తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో వెంకటేశ్వర్లు తో పాటు ప్రజల నుంచి మంచి స్పందన ఉందని తెలుగుదేశం పార్టీ ప్రజలకు మంచి సేవలు అందిస్తుందని వాకిచర్ల గుర్రప్ప శెట్టి కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు మంచి భరోసా ఇస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమంలో నాయకులు విస్తృతంగా పాల్గొని మెంబర్ షిప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఢిల్లీ బాబు, 12వ వార్డు ఇన్చార్జి వివేక్ గౌడ్, రాకేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

న్యాయమూర్తి చంద్ర ధనశేఖర్‌కు అభినందనలు

విశాలాంధ్ర-సత్యవేడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణవాసి తూటా చంద్ర ధనశేఖర్‌కు స్థానిక ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి అభినంద నలు తెలిపారు. సోమవారం హైకోర్టు ప్రాంగణంలో జరిగిన ఒక కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన తూటా చంద్ర ధనశేఖర్తో పదవి బాధ్యతలు చేయించారు. చంద్రధన శేఖర్తో పాటు న్యాయమూర్తు లుగా నియమించబడిన మరో ఇద్దరితో కూడా హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవి బాధ్యతలు చేయించారు. ఈనేపథ్యంలో హైకోర్టు న్యాయమూర్తిగా పదవి బాధ్యతలు స్వీకరించిన తూటా చంద్రధనశేఖర్ను సత్యవేడు ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి, రఘుపతి రెడ్డి, హైకోర్టు న్యాయవాది వినోద్ తదితరులు కలిసి పూలబొకే ఇచ్చి అభినందించారు. కాగా హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తూటా చంద్రధనశేఖర్ సత్యవేడులో ప్రముఖ న్యాయవాదిగా కొనసాగు తున్న చంద్రశేఖరన్ కుమారుడు. ఈ నేపథ్యంలో హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యత స్వీకరించిన తూటా చంద్రధనశేఖర్‌కు స్థానిక న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-కోట: కోటలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కూటమి ప్రభుత్వ సహకారంతో 30 పడకల నుండి 50 పడకలకు పెంచేందుకు కృషి చేస్తానని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కుమారి కోటేశ్వరరావు పేర్కొన్నారు. కోటలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం మండల బీజేపీ నాయకులతో కలిసి తనిఖీ చేశారు.ఈసందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కోట సామాజిక ఆరోగ్య కేంద్రం కోట,వాకాడు చిట్టమూరు మండలాలకు,చిల్లకూరు లోని కొన్ని గ్రామాలకు ప్రధాన ఆరోగ్య కేంద్రంగా సేవలు అందిస్తుందని ఈ ప్రాంతాలలోని పేదలు కార్పొరేట్ హాస్పిటల్ కి వెళ్లలేక ఈ ఆరోగ్య కేంద్రంలోనే ప్రసూతి,ఆపరేషన్లతోపాటు డెంగు, మలేరియా, టైఫాయిడ్, పాముకాటు వంటి అత్యవసర చికిత్సలు పొందుతున్నారని. అయితే ఈఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల స్థాయికిపెంచితే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేదలకు అందించవచ్చు అన్నారు. రాష్ట్రంలోకూటమి ప్రభుత్వంలో ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లి 50 పడకల స్థాయికి పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, మండల కన్వీనర్ సారంగం. రమేష్ బాబు, నాయకులు ఎస్.అంబరీష్, ఎల్.వెంకటేశ్వర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బండారుపల్లిలో ముళ్లపొదలు తొలగింపు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బండారుపల్లి గ్రామంలో నెలకొనివున్న ముళ్ల పొద లను జెసిబితో తొల గించారు. సోమవారం శ్రీకాళహస్తి నియోజక వర్గం ఏర్పేడు మండలం, బండారుపల్లి గ్రామంలో యువకులు కోరిక మేరకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో జెసీబీ ఏర్పాటు చేసి ముల్లపొదలు తొలగిస్తూ నూతనంగా గ్రౌండ్ లెవెల్ చేసే కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు ఆర్.శివ శంకర్ రెడ్డి, ఎం.సుబ్రహ్మణ్యం యాదవ్, ఆర్.రామిరెడ్డి, శంకర్ రెడ్డి, ధనుంజయులు, వెంకటేష్, ఎం.బత్తిరెడ్డి, చిరంజీవులు యువత పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాల సంఖ్య మరింత పెంచాలి

రాష్ట్ర ఓపెన్ స్కూల్ సమన్వయకర్త నాగేంద్ర రావు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఓపెన్ స్కూల్ 10వ తరగతి ఇంటర్మీడియట్ ప్రవేశాల సంఖ్యను మరింతగా పెంచాలని రాష్ట్ర కోఆర్డినేటర్ నాగేంద్ర రావ్ అన్నారు. తిరుపతి జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలతో తిరుచానూరులో సోమవారం సాయంత్రం అడ్మిషన్ ల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెగ్యులర్ 10వ తరగతి నందు 243 మంది మధ్యలో చదువు మానివేసిన వారు ఉన్నారని వారిని చైతన్యపరిచి ఓపెన్ స్కూల్ నందు చేర్చుకునే ప్రయత్నం చేయాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లు పరంగా చూస్తే జిల్లా ఎంతో వెనకబడి ఉందని వివరించారు.ఈనెల 31 వరకు ప్రవేశాలకు గడువు ఉందని ఆలోపు టార్గెట్ పూర్తిచేయాలని ప్రతి ఒక్కరిని కోరారు. ప్రవేశాలలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా చూడాలన్నారు. అభ్యర్థులు ఆన్లైన్ చేసిన అప్లికేషన్లను అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు నిశితంగా ధ్రువీకరణ పత్రాలతో పోల్చి కన్ఫర్మేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏదైనా తప్పులు దొర్లితే సమన్వయకర్తలే బాధ్యత వహించాల్సిందని చెప్పారు.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన సమన్వయకర్తలందరూ మాట్లాడుతూ ప్రతి ఏడాది రెగ్యులర్ 10వ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజులు చెల్లింపు గడువు అయిన మీదటే ఓపెన్ స్కూల్ ఫీజులకు గడువు ఇచ్చేవారని, ఏడాది ముందుగానే అడ్మిషన్ల గడువు పూర్తి చేస్తామన్నటం బాధాకరమన్నారు. క్షేత్రస్థాయిలో వస్తున్న పలువురి అభ్యర్థుల అభ్యర్థనల మేరకు నవంబర్ ఆఖరి వరకు కోపం స్కూల్ ప్రవేశాలకు గడువు పెంచాలని రాష్ట్ర కోఆర్డినేటర్ కు ముక్తకంఠంతో విన్నవించారు. అనివార్య కారణాల వలన రెగ్యులర్ తరగతులలో పరీక్ష ఫీజులు చెల్లించలేని వారికి ఓపెన్ స్కూల్ ఉపయోగించుకునే అవకాశం కల్పించాలని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు కోరారు. గడువు పెంచకపోతే పలువురు విద్యార్థులు విద్యకు మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని రాష్ట్ర కోఆర్డినేటర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్,జిల్లా ఓపెన్ స్కూల్ సమన్వయకర్త గురుస్వామి రెడ్డి,తిరుపతి జిల్లాలోని తిరుపతి పుత్తూరు డివిజన్ల పరిధిలోని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు జిల్లా విద్యాశాఖ అధికారులు, సిబ్బంది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ నైపుణ్యం పెంపొందించుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు టిడిపి సమన్వయకర్త డాక్టర్ శ్రీపతి బాబు కోరారు. సోమవారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం భారతి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రగ్బీ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు పరమశివం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీపతిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడా రంగాన్ని అన్ని విధాల ప్రోత్సహిస్తుందన్నారు. అయితే క్రీడా పోటీల్లో విద్యార్థులు వారి సత్తా చాటేవిధంగా క్రీడా నైపుణ్యాన్ని పెంచే బాధ్యత పీఈటీ మాస్టర్లపై ఉందన్నారు. పైగా ప్రతిరోజు క్రీడలకుగాను కొంత సమయాన్ని విద్యార్థులు కేటాయించాల్సి ఉందన్నారు. జిల్లాస్థాయిలో జరిగే ఈ ఆటల పోటీల్లో రాష్ట్ర స్థాయికి కూడా ఎంపిక అవుతారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తదనంతరం టిడిపి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీపతిబాబు స్థానిక నాయకులతో కలిసి జిల్లాస్థాయి రగ్బీ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. ఈ పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి వివిధ మండలాల నుండి వివిధ పాఠశాల నుండి దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ సెక్రెటరీ బాబు,సత్యవేడు నియోజకవర్గ ప్రెసిడెంట్ కుమార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలుర వ్యాయామ ఉపాధ్యాయుడు మురళి, మనీ కుమార్, లోకనాథం, ఢిల్లీరాణి, ఎస్ఎంసి చైర్మన్ నందిని పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి రాస్ సంస్థ రూ. 50 లక్షలు విరాళం



విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాష్ట్రీయ సేవా సమితి తిరుపతి ప్రధాన కార్యదర్శి డా. ఎస్.వెంకట రత్నం, సంయుక్త కార్యదర్శి ఎం. మమత, సూపరింటెండెంట్ వి. నాగరాజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అమరావతి లో కలసి, విజయవాడలో సంభవిం చిన వరద విపత్తు బాధితుల పునరావాసం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా రూ.50 లక్షలు డిమాండ్ డ్రాఫ్టును 20-సూత్రాల పథకం మాజీ చైర్మన్, టి.శేష సాయిబాబు సమక్షంలో అందజేశారు. ప్రధాన కార్యదర్శి డా.ఎస్.వెంకటరత్నం మాట్లాడుతూ ఈ సామాజిక ప్రయోజనం కోసం తమ వంతు సహకారం అందించ డానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అసంఖ్యాక లబ్దిదారులకు, ముఖ్యంగా సంస్థ యొక్క మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు, రైతు లబ్దిదారులకు, మా తిరుపతి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులకు, సంస్థ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విపత్తును అధిగమించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి అనుబంధంగా రాష్ట్రీయ సేవా సమితి చేస్తున్న చొరవ పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రాస్ సంస్థ యొక్క కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున, తన వ్యక్తిగతంగా సహకారం అందిస్తానని సిఎం హామీ ఇచ్చారు.

నాగలాపురం ముని ప్రదీప్‌కు డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నాగలాపురం ముని ప్రదీప్‌కు ఐఐటీ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి మండలం, బొక్కశంపాలెం గ్రామానికి చెందిన నాగలాపురం. వెంకట సుబ్బయ్య, నాగలాపురం. రమాదేవి కుమా రుడు డాక్టర్ నాగలాపురం ముని ప్రదీప్‌కు ఐఐటి భువనేశ్వర్ యూనివర్సిటీ వారు సివిల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ పట్టాని ఐఐటీ యూనివర్సిటీ డైరెక్టర్ అమిత్ పత్ర చేతులు మీదగా అందజేశారు. డాక్టరేట్ వచ్చిన సందర్భంగా గ్రామం ప్రజలతోపాటు కావలి. శివకుమార్ పలువురు అభినందనలు తెలియజేశారు.

బంగారు తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన దేవదేవుడు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయ మాడవీధుల్లో శ్రీవారు ఉభయదేవేరులతో కలిసి సోమవారం సాయంత్రం బంగారు తిరుచ్చి వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని వేకువఝామున సుప్రభాత సేవతో మేల్కొల్పి అనంతరం శాస్త్రోక్తంగా నిత్య కట్ల కైంకర్య సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ ముఖ మండపంలోకి తీసుకువచ్చి సుగంధ ద్రవ్యాలతో శుభ్రపరిచి, పట్టు పీతాంబరాలతో అలంకరించి బంగారు తిరుచ్చి వాహనంపై అధిష్టించారు. అనంతరం స్వామి వారు శ్రీనివాస మంగాపురం తిరుమాఢ వీధుల్లో విహరించగా భక్తులు పెద్ద సంఖ్యలో కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వరలక్ష్మి, టెంపుల్ ఏ ఈ ఓ యమ్ గోపీనాథ్, టెంపుల్ సూపరింటెండెంట్ వల్ల%శీ% శెట్టి రమేష్ బాబు, టెంపుల్ ఇనస్పెక్టర్ కె. కిరణ్ కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ అనంబట్టు ధన శేఖర్ అర్చకులు కళ్యాణ సుందర్ స్వామి, గోపాల్ భట్టాచార్య సంతాన కృష్ణన్ అధ్యాపక, డాక్టర్. లక్ష్మీ రాజేష్ స్వామి పరిచారిక, నాళ్ళురి విష్ణుమూర్తి స్వామి పరిచారిక, టెంపుల్ సెక్యూరిటీ ఉమా మహేశ్వర రావు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

సామాజిక సేవలోనూ ముందుంటాం: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజా ఉద్యమాల్లోనే కాకుండా సామాజిక సేవల్లో కూడా ముందుంటామని ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. అమరవీరులను స్మరించుకుంటూ శ్రీకాళహస్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎంజీఎం హాస్పిటల్ నందు నిర్వహించినటువంటి రక్తదాన శిబిరం కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి కోగిలి మునిచందు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలోనే కాకుండా సామాజిక పలు సేవా కార్యక్రమంలో కూడా ఏఐఎస్ఎఫ్ గా ముందుంటామన్నారు. అదేవిధంగా ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. దేశ సంరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సర్వీస్ చేసినటువంటి ఎంతోమందికి ఈ విధంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు అభి, నాయకులు శివ, నవీన్, సతీష్, సల్మాన్, చందు, లోకేష్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యర్థాలు.. అధికారుల నిర్లక్ష్యమే కారణం

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని తాళ్వాయిపాడు గ్రామ పరిధిలో నాయుడు పేట సరిహద్దు పక్కనే ఇటు వెంకటగిరికి, శ్రీకాళహస్తికి, నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ కు వెళ్లే కూడలిలో గోమతి ఫ్యామిలీ దాబా (రెస్టారెంట్) ఉంది, ఈ దబ్బా నేషనల్ హైవే కి నాయుడుపేటపట్టణ ప్రాంతానికి దగ్గరగా ఉండడంతో నిత్యం వేలమంది ప్రజానీకం కాలినడకన వివిధ రకాల వాహనాల పై అటువైపు ప్రయాణిస్తుంటారు, రోడ్డు పక్కనే దాబాకు సంబంధించి వ్యర్థ పదార్థాలను పారవేసి పట్టించుకోకపోవడంతో ఆ చెత్త బాగా కుళ్ళి దాని నుంచి దుర్వాసన వస్తున్న, డాబా యాజమాన్యం గాని సంబంధిత అధికారులు గానీ పట్టించుకోక ఆ రహదారి వెంట ప్రయాణిస్తున్న ప్రజానీకం ఇబ్బందులకు గురి అవుతున్నారు. వీరికి సంబంధించిన మరో ఏవి రెసిడెన్స్ నందు మరుగుదొడ్ల నుంచి వచ్చు వ్యర్థాన్ని నిలువవుంచే సరిపడ సెప్టిక్ ట్యాంకులు లేనందున ఆ వ్యర్థాన్ని చుట్టుపక్కల పొలాలలో పంపుసెట్ల సహాయంతో తొలగిస్తున్నారు. సామాన్య రైతు కుటుంబాలు ఇల్ల మధ్యలో చిన్న చిన్న పల్లపు ప్రాంతాలు ఉన్న మురికిగుంటలు ఉన్న వాటి వల్ల దోమలు చేరి రకరకాల వ్యాధులు కు కారణమవుతుంది అంటున్నా అధికారులు ఇంత కాలుష్యము జరుగుతున్న పట్టించుకోక పోవడం వెనుక కారణమేమిటిని కొంతమంది ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా అడిగితే యాజమాన్యం వారిపై అవాకులు చవాకులు పేలుతున్నారని అందుకే ఇంత జరుగుతున్నా ప్రశ్నించే వారు లేరంటున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ఎన్ని అవాంతరాలు జరుగుతాయో, సమస్యలను పరిష్కరిస్తారా మద్దతు ఇస్తారా వేచి చూడాలి.

క్యాస్టాల్ ల్యాబట్రి పరిశ్రమలో చోరీ

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని గ్రద్దగుంట పంచాయతీ జైన్ దేవాలయ సమీపంలోని క్యాస్టాల్ ల్యాబ్ పరిశ్రమలో గుర్తుతెలియని వ్యక్తులు క్యాష్ డ్రాలోనున్న ఐదు లక్షల 74 వేల రూపాయల నగదును చోరీ చేసిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. తడ ఎస్సై కొండప్ప నాయుడు సమాచారం మేరకు గ్రద్ద గుంట పంచాయతీ పరిధిలోని జైన్ దేవాలయం సమీపంలో గల క్యాస్టాల్ ల్యాబట్రి పరిశ్రమలో అడ్మిన్ మేనేజర్ గా పనిచేస్తున్న ఎస్కే కాలెషా గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నాడని ఈనెల 14వ తేదీన పరిశ్రమ ఎండీ పరిశ్రమ మెయింటెనెన్స్ మరియు కార్మికులకు దీపావళికానుకల కొరకు 6లక్షల రూపాయలు చెక్ ఇవ్వడంతో 17వ తేది సూళ్లూరుపేట ఎస్‌బీఐ బీలో డ్రా చేసుకుని పరిశ్రమ లోని ఆఫీస్ లాకర్లో నగదును పెట్టుకొన్నారని,ఈ నెల 26 వ తేదీ కాలెషా క్యాష్ డ్రాలో 5 లక్షలు పెట్టి,మిగిలిన 1లక్ష క్యాషియర్ కు అందజేయగా క్యాషియర్ ఆఫీస్ ఖర్చులకు పోను 74వేల రూపాయలు క్యాషియర్ లాకర్లో పెట్టి లాక్ చేసి వెళ్లారని సోమవారం ఉదయం విధులకు వెళ్ళి ఆఫీస్ లాకర్ ను పరిశీలించగా అడ్మిన్ మేనేజర్ కాలెషా, క్యాషియర్ డ్రాలు పగులగొట్టి నగదు చోరీ జరిగినట్లు గుర్తించి తడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

క్రీడాకారులను అభినందించిన సిఐ



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల క్రీడాకారులను టూటౌన్ సిఐ వెంకటేశ్వర్లు అభినందించారు. వచ్చే నెల 8, 9, 10వ తేదీల్లో నంద్యాలలో జరగబోతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో క్రీడాకారులు పాల్గొననున్నారు. వీరికి బాల్ బాడ్మింటన్ జిల్లా ప్రెసిడెంట్ సి.వెంకటస్వామి శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ ఈ క్రీడాకారులను అభినందించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఇంకా ముందుండాలని, అన్ని రంగాల్లో మంచి స్థానంలో ఉండాలని క్రీడలు వల్ల ఉపయోగాలు క్రీడల వల్ల ఉద్యోగ అవకాశాలు మరెన్నో ఉపయోగకరమైన విషయాలను మహిళా క్రీడాకారులకు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల పిడి నరసింహారావు, బాల్ బాడ్మింటన్ సభ్యులు చంద్ర, సుధాకర్, పిడి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఏపీ ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా తిరుపతి వచ్చిన ఆయన ఓ ప్రైవేటు హోటల్ లో ఎన్డీఏ కూటమికి చెందిన ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ప్రభుత్వం దీపావళి కానుకగా ఉచితంగా సిలిండర్లను అందిస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ ఛార్జీలు పెంచడానికి గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు పలుమార్లు ఢిల్లీకి వెళ్లారని, వైఎస్సార్ సీపీ నాయకుల మాదిరిగా బెయిల్, కేసుల కోసం వెళ్లలేదని ఎద్దేవా చేశారు. పార్టీలో అర్హులైన వారందరికి త్వరలో నామినేటెడ్ పదవులు వస్తాయని మంత్రి సత్యప్రసాద్ తెలిపారు. రీసర్వే పూర్తయ్యాక జిల్లాల పునర్విభజన పై దృష్టి సారిస్తామన్నారు. సత్యవేడులో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, త్వరలో వాటిని పరిష్కరిస్తామన్నారు. జగన్ కుటుంబ వివాదంతో తమ పార్టీకి సంబంధం లేదన్నారు. తల్లి, చెల్లికి ఆస్తులు ఇవ్వని ఏకైక వ్యక్తి జగన్ అని అన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట పట్టణ పరిధిలో పలుప్రాంతాలలో, సోమవారం నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. (ఎయిడ్స్)పై అవగాహన కొరకు మీకుతెలుసా కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో నవజీవన్ ఆర్గనైజేషన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ బాలాజీ తెలియజేశారు. పట్టణపరిధిలో టి.యమ్.ఆర్ జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకు హెచ్ఐవి మీద అవగాహన కల్పించారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షతలేకుండా, ఎయిడ్స్ గురించి సమాజంలో తెలిసిన వ్యక్తులకు వివరించాలని విద్యార్థులను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. జువ్వలపాలెం గ్రామంలో మీకుతెలుసా కార్యక్రమంలో హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో 60 మంది ప్రజలు, స్వచ్ఛందంగా పాల్గొనగా వారిలో 12 మంది నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేశారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం ధ్యేయం

విశాలాంధ్ర-రామకుప్పం: స్వయం సహకార సంఘం తో మహిళలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి లు కోరారు. సోమవారం శ్రీ శక్తి భవన్ లో ఏర్పాటు చేసిన మహిళా సంఘాల లీడర్లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న పరిశ్రమలుగా ఏర్పాటు చేసుకొని బ్యాంకుల ద్వారా రుణాలు పొంది అభివృద్ధి చెందాలని ఆవులు, గొర్రెలు, కోళ్ళు, టైలరింగ్, అల్లికలు, చేతివృత్తులు తదితర వాటిని ప్రోత్సహిస్తూ ఇతర రాష్ట్రాలకు ఎగుమతులకు సహకరిస్తామన్నామని నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం పై ప్రత్యేక శ్రద్ధ వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు కార్యక్రమంలో మండల తెదేపా మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, చలపతి, చిన్నికృష్ణ, మహమ్మద్ రఫీ, విజయ్ కుమార్ రెడ్డి, విశ్వనాథ్, ఆదిల్ బాషా, మంజునాథ్, సురేష్, మరియు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు కృషిని సఫలం చేద్దాం

చిత్తూరు ఎంపీ, పూతలపట్టు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్ళుగా భావించి, అహర్నిశలు శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషిని, అంచనాలకు మించిన టీడీపీ సభ్యత్వ నమోదుతో.సఫలం చేద్దామంటూ.. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు.పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం, తెల్లగుండ్లపల్లి పంచాయతీ, తెల్లగుండ్లపల్లె గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం పై పార్టీ శ్రేణులకు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. లక్ష రూపాయలు చెల్లించి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని పొందిన ఆ ప్రాంత టీడీపీ సీనియర్ నేత ప్రవీణ్‌ను, తెల్ల గుండ్లపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ మాధవి మోహన్ నాయుడును ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు అభినందించారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను టిడిపి అధిష్టానం గుర్తిస్తుందన్నారు. వారి సేవలను పరిగణలోకి తీసుకొని తగినవిధంగా న్యాయం చేస్తుందన్నారు. ఈ విషయంలో టిడిపి అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ముందు వరుసలో ఉన్నారని ఆయన చెప్పారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో సభ్యత్వ నమోదు జోరుగా సాగుతుందని, గతం కంటే ఈసారి సభ్యత్వ నమోదును పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో పూతలపట్టు నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలబెట్టడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. కేవలం వంద రూపాయలతో సభ్యత్వాన్ని నమోదు చేసుకున్న టీడీపీ కార్యకర్తలకు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, తవణంపల్లి మండలాధ్యక్షుడు దిలీప్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ నాయుడు, తెల్ల గుండ్లపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ మాధవి మోహన్ నాయుడు, సర్పంచ్ అరుణ, చిత్తూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, టిడిపి యాదవ సాధికార జిల్లా అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, ఎంపీటీసీ రాధాకృష్ణ, టిడిపి నాయకులు రవిచంద్ర, ప్రవీణ్, పరంధామ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియమింపబడి... సోమ వారం జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన రెవిన్యూశాఖా మాత్యులు అన గాని సత్యప్రసాద్‌కు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. శ్రీకాళహస్తి నియోజక వర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కోరారు.

రెవెన్యూ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర - సూళ్లూరు పేట: తిరుపతిలోని హోటల్ రిడ్జి నందు మొదటిసారి జిల్లా ఇంచార్జి మంత్రిగా విచ్చేసిన రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసిన సూళ్లూరు పేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ. అనంతరం నియోజకవర్గం నందు ప్రధాన సమస్యలను ఇంచార్జి మంత్రికి తెలిపివాటిని వెంటనే నెరవేర్చాల చర్యలు చేపట్టాలని కోరడమైనది అని తెలిపారు.

బిసిఎం పాఠశాల క్రీడా ఆణిముత్యాలను అభినందించిన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

విశాలాంధ్ర - తిరుపతి : విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకుని, రాణించాలని తెలుపుతూ బిసిఎం పాఠశాల క్రీడా ఆణిముత్యాలను జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అభినందించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు మంగళం స్థానిక బాలచంద్ర మెమోరియల్ హై స్కూల్ క్రీడాకారులు మర్యాద పూర్వకంగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గారిని కలిశారు. జంప్ రోప్ పోటీల్లో అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఇలాగే క్రీడల్లో ముందుకు సాగాలని మరెన్నో విజయాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి గౌరవాన్ని ప్రతిష్టతను తేవాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా విద్యార్థులను ప్రోత్సహిస్తూ మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిల వరకు ప్రోత్స హించిన కరస్పాండెంట్ ప్రియా ను మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రమీనను తిరుపతి జెసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎన్డీసి దేవేంద్ర రెడ్డి, పిడి డిఆర్డిఏ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

యస్వీయూకు ప్రవాస భారతీయులు రూ.10 లక్షల విరాళం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలో దూరవిద్య ద్వారా మనోవిజ్ఞాన శాస్త్రం అభ్యసించి, అమెరికాలోని చికాగోలో వుంటున్న ఫ్రీ లైన్స్ జర్నలిస్టు, ఇండియా ట్రిబ్యూన్ పత్రిక మాజీ ఎడిటర్ జె.వి.లక్ష్మణరావు వారి తల్లిదండ్రుల పేరున దూరవిద్య శాఖలో తరగతి గది కోసం 10 లక్షల విరాళం కలిగిన చెక్కునూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు అందించారు. వీరు తణుకులో పుట్టి, ఇండియన్ ఎక్స్ప్రెస్, హిందూ, డెక్కన్ క్రానికల్, అమెరికాలో ఇండియన్ ట్రిబ్యూన్ తదితర ఆంగ్ల పత్రికలకు ఎడిటర్‌గా దేశవిదేశాలలో దాదాపు 65 సంవత్సరాల సర్వీస్ అందించారు. లక్ష్మణ్ రావు ,భారత తొలి ప్రధాని నెహ్రూ మీడియా సలహాదారు మోరిస్ తోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గత ముఖ్యమంత్రులు నందమూరి తారకరామారావు కి, చెన్నారెడ్డి కి మీడియా సలహాదారులుగా పనిచేశారు. అదేవిధంగా అప్పటి రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాంని, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని వారి అమెరికా పర్యటనలో ఇంటర్వ్యూలు చేసి ప్రచురించి ఉన్నారు. లక్ష్మణరావు 87 సంవత్సరాల వయసులోయస్వీయూలో దూరవిద్య ద్వారా విద్యను అభ్యసించడం, ఈ రోజు విరాళం ఇవ్వడం పట్ల వర్సిటీ ఉపకులపతి, రిజిస్ట్రార్ లు కొనియాడారు. వర్సిటీకి విరాళం అందించినందుకు ఆయనను ప్రత్యేకంగా దుశ్శాలువతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. పాకనాటి హరికృష్ణ యాదవ్, ఇంజనీర్ తాండవ కృష్ణ, డిడిఇ డైరెక్టర్ ఆచార్య తవమణి, డిఆర్ సునీత, గాలం దయసాగర్ మరియు డిడిఈ భాస్కర్, ఎస్సి ,ఎస్టి పరిశోధక విద్యార్థుల సంఘం అధ్యక్షుడు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వస్తున్న ప్రతి ఒక్క అర్జీకి ఆ వారం లోపల సమస్యలను పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి .మురళి డిమాండ్‌చేశారు. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్న అధికారులకు అనేక అర్జీలను ఆయన సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీదారుడు సుమారు 5 6 వారాలకు తక్కువ కాకుండా తిరుపతికి వచ్చి అర్జీలు సమర్పిస్తున్న సమస్య పరిష్కారం కాకుండా అలాగే కొనసాగడం అధికారుల పనితీరును గుర్తు చేస్తున్నదని ఉద్యోగ చేశారు సమస్య పరిష్కారం కోసం అర్జీ వస్తే జిల్లా కలెక్టర్ ఆఫీసులో అర్జీలు పైన రాసి పంపుతున్న ఏఆర్జికి సక్రమమైన పరిష్కారంగానే సమాధానాలు గాని కిందిస్థాయి మండల అధికారులు ఎవరూ చేపట్టకపోవడం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సమస్య నాన్చుడికి మరింత ఆద్యం పోస్తున్నట్టుగా అనిపిస్తుంది అన్నారు అందుకు ఉదాహరణగా ఏర్పేడు మండలం పల్లవ హరిజనవాడకు చెందిన బోడేయ్య భూ సమస్య మరియు అమ్మపాలెం చెందిన దేశమ్మ భూ సమస్య వెంకటగిరి మండల పరిధిలో ఉన్న ఫారెస్ట్ భూ సమస్య , ముసిలిపేడు ఎస్టీల భూములను అదే గ్రామానికి చెందిన అగ్రకుల పెత్తందారులు ఆర్ ఐ వీఆర్వోలని అడ్డం పెట్టుకొని రికార్డులు తారుమారు చేసుకుని మామిడి తోటను ఆక్రమించుకోవడం , రామాపురం ఎస్టీ భూములకు రెవెన్యూ వారి సర్వే జయించి ప్రతి లబ్ధిదారునికి హద్దులు చూపించాలని ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అనేక ప్రజా సమస్యలపై వారం వారం అర్జలు ఇస్తున్న వాటికి పరిష్కారం చూపకపోవడానికి బలమైన కారణం ఏమిటో అధికారులు తెలియజేయాలని డిమాండ్‌చేశారు. సమస్య పరిష్కారం కాలేదు అని అంటే అధికారులకు పేదవాళ్లు లంచాలు ఇవ్వలేదన్న కారణంతో చేయకపోవడం లేదా అగ్రకుల పెత్తందారులకు భయపడి పేదల సమస్యలను పట్టించుకోకపోవడం అర్థం కాని పరిస్థితి వస్తున్నదని ఇది ఇలాగే కొనసాగితే లబ్ధిదారులందరినీ పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం కదిలించి ఆందోళన కార్యక్రమం చేపట్టాల్సి ఉంటుం దని ఆయన ఈ సందర్భంగా హెచ్చరిస్తూ తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని అర్జీలు అన్నిటికీ సమస్య పరిష్కారం అయ్యే దిశగా అధికారులకు హుకుం జారీ చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నంపెంచలయ్య, ఏఐటియుసి నాయకులు లాజర్, మిడ్ డే మీల్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుశీల,మణి,ఆదెమ్మ,బోడేయ్య,వెంకటయ్యలబ్ధిదారులు పాల్గొన్నారు.

కాలువల్లో చెత్త వేస్తే జరిమానా విధించండి

పెండింగ్ పన్నులు వసూలు చేయండి: కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలోని మురుగునీటి కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరంలో పారిశుద్ధ్య పనులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పన్నుల వసూళ్లు, అభివృద్ధి పనులు తదితర అంశాలపై నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సోమవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అన్ని వినతులను పరిష్కరించాలని అన్నారు. నగరపాలక సంస్థకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అన్ని పన్నులను వసూలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నట్లు ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేపట్టాలని అన్నారు. నగరంలో ఎక్కడైనా చెత్త కనిపిస్తే ఆయా ప్రాంతాల్లోని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలకు త్రాగునీరు నిర్ణీత సమయంలో సరఫరా చేయాలని అన్నారు. అలాగే డ్రెయినేజీ కాలువల్లో ఎప్పటికప్పుడు మట్టి, చెత్త తొలగించే పనులు చేపట్టాలని అన్నారు. సిసి రోడ్లు నిర్మాణం, డ్రెయినేజీ కాలువల మరమ్మత్తులు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో వీధికుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని వెటర్నరీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్స్ సేతు మాధవ్, రవి, డి.సి.పి. మహా పతి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి . ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

టాస్క్ ఫోర్సులో...

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - తిరుపతి : అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎఎస్టీఎఫ్)లో రక్తదానం శిబిరం నిర్వహించారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ నేతృత్వంలో 29మంది టాస్క్ ఫోర్సు ఉద్యోగులు రక్తదానం చేశారు. తిరుపతి రుయా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి డాక్టర్ హరిత, తమ సిబ్బందితో టాస్క్ ఫోర్సు కార్యాలయంలో రక్తదానం శిబిరం నిర్వహిం చారు. తరువాత ఎస్పీ పీ శ్రీనివాస్ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకుని నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. రక్తదానం చేయడం వల్ల శరీరంలోకి కొత్తరక్తం చేరుతుందని అన్నారు. దాని వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. రక్తదానం చేసిన వారిలో డీఎస్పీ జి. బాలిరెడ్డి,ఆర్ఐ కే.సురేష్ కుమార్ రెడ్డి, సీఐ సురేష్ కుమార్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు. రక్తదానం చేసిన వారికి హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంకు ఉద్యోగులు పండ్లను పంపిణీ చేశారు.